# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా రామానాయుడు



తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 30 ప్రభాతవార్త:
భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎ.రామానాయుడు ఎన్నికయ్యారు.ఈనెల 26 నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నంలో సిపిఐ రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఇందులో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రామానాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ఉమ్మడి చిత్తూరు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడుసార్లు పనిచేశారు.చిత్తూరు జిల్లా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన రామానాయుడికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది.ఆయన ఎన్నిక కావడం పట్ల తిరుపతి,చిత్తూరు జిల్లాల సిపిఐ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియచేశారు.






## వినాయకచవితికి ప్రజలకు విజయోస్తు



చిత్తూరు, తిరుపతి ఆగస్టు 30 ప్రభాతవార్త:
చిత్తూరు, తిరుపతి జిల్లాల ప్రజలు చేపట్టిన పనులకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా విజయం సిద్ధించాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, హరినారాయణన్, వెంకట్రమణారెడ్డి, ఎస్పీలు రిశాంత్‌రెడ్డి, పరమేశ్వరెడ్డిలు ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు, ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. అందరికి అటంకాలు తొలగి మంచి జరగాలని తాము అభిలాషిస్తున్నట్లు తెలిపారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో తులతూగాలని వారు కోరారు. అలాగే ఎంపీలు రెడ్డప్ప, పివి మిధున్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌లు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంత కుప్పంలో వైకాపా రౌడీల అరాచకం

## మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లపై నారా లోకేష్ ఫైర్



చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:
ప్రశాంతంగా వున్న కుప్పంలో వైకాపా రౌడీలు అరాచకం చేస్తుంటే పోలీసులకు కన్పించడం లేదా! అంటూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కుప్పంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలపై పోలీసు కేసులు నమోదై చిత్తూరు జైలులో రిమాండ్‌లో వున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను పరామర్శించడానికి మంగళవారం జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం చిత్తూరు వచ్చారు. చిత్తూరు జైలులో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను కలిసి వెలుపలికి వచ్చిన నారా లోకేష్ విలేకరులో మాట్లాడుతూ కుప్పంలో రోడ్డుపై వెళ్తున్న నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై వైకాపా నాయకులు, కార్యకర్తలు రాళ్ళు విసిరారని వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వైకాపా నాయకులు కుప్పంలో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపితే తాము అధికారంలోకి వస్తే ఇంతకు ఇంత అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఎలా చెబితే అలా విని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పలు సెక్షన్లు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. కుప్పం చంద్రబాబు హయాంలోనే కుప్పంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కుప్పంలో అక్రమ క్వారీ పనులను అడ్డుకోవడంతోనే అధికార వైకాపా నాయకులు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు కుప్పంలో అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రస్తుతం అరాచకానికి పాల్పడుతున్న వైకాపా నాయకులు, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



రోడ్డు ప్రమాదంలో అశువులుబాసిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న లోకేష్

## భయం మా బయోడేటాలోనే లేదు..!

**ఇష్టారాజ్యంగా పోలీసు కేసులు**
**గంగపల్లి భాస్కర్, బన్నీ కుటుంబాలకు పార్టీ అండదండలు**
**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి నారా లోకేష్**

చంద్రగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:
అధికార పార్టీ అక్రమ కేసులతో క్యాడర్ ఆందోళన చెందుతున్నారన్న ప్రశ్నకు భయం మా బయోడేటాలోనే లేదంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి నారా లోకేష్ తేల్చిచెప్పారు. రోడ్డు ప్రమాదంలో అశువులుబాసిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగపల్లి భాస్కర్, తెలుగుయువత మండల అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి (బన్నీ) కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించారు. ఆ ఇద్దరి మృతి పార్టీకి, మీ కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా పార్టీ మీకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భాదిత నాయకుల కుటుంబ నేపథ్యాన్ని ఆయనకు పులివర్తి నాని వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారంటూ దుయ్యబట్టారు. కార్యకర్తలను కాపాడుకునేందుకు తమ పోరాటం ఆగదన్నారు. మాజీ మంత్రి అమర్‌నాద్ రెడ్డి, నాయకులు సింగు సుధ, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కొండూరు ప్రవీన్ రాయల్, వీరంగారి రమేష్ రెడ్డి, సక్కుర్ ధనంజయరెడ్డి, లంకెళ్ళ లలిత, అమ్ములు పాల్గొన్నారు.

## గణపయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**వేకువ జామున 4 గంటల నుండే దర్శనం**
**నేడు స్వామివారికి మంత్రి పట్టు వస్త్రాల సమర్పణ**



ఆలయ అలంకరణకు సిద్ధం చేస్తున్న పుష్పాలంకరణ, రంగవల్లులు

కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త:
సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం సర్వం సన్నద్ధమైంది. కాణిపాకం దేవస్థానంలో బుధవారం నుండి సెప్టెంబర్ 20 వరకు వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈమేరకు ఉత్సవాలను గతంలో వలె అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా అన్వేటి మండపం, సుపథమండపంలలో రంగవల్లికలను అందంగా తీర్చిదిద్దారు. నూతన ఆలయంలో ఈఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇదిలా వుండగా వినాయచవితి సందర్భంగా స్వామివారికి ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు.

### సర్వాంగ సుందరంగా అలంకరణ

బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు వివిధ రకాల విదేశీ, స్వదేశీ జాతీ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. నూతన ఆలయంతో పాటు ప్రధాన ఆలయంలోని అన్వేటి మండపం, సుపథమండపంలను పుష్పాలు, అరటి చెట్లు మామిడి తోరణాలతో అలంకరించారు.

## చెన్నై పురవీధుల్లోనూ అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శనలు

- ఘనంగా ఆజాదికీ అమృత్ మహోత్సవాలు



చెన్నైలో అంతరిక్ష ప్రగతిని వివరిస్తూ ప్రదర్శన

శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త
శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఆజాదికీ అమృత్ మహోత్సవాలు ఇతర రాష్ట్రాల్లోనూ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం తమిళనాడులోనూ అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శనలు జరిగాయి. చెన్నై మహానగరంలోని కోడంబాకం ప్రాంతంలో ఉన్న మీనాక్షి సుందరం కళాశాలలో ఆజాది కీ అమృత్ మహోత్సవాలు జరిపారు. శ్రీహరికోటలోని పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ సూచనలతో చీఫ్ జనరల్ మేనేజర్ శంకరన్ ఆధ్వర్యాన ఒక బృందం చెన్నైకి వెళ్లి అక్కడ రాకెట్ నమూనాలు, ఉపగ్రహాల ఉపయోగాలను తెలియజేసే ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. తమిళనాడు సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నత ఉద్యోగిగా ఉంటూ పదవీ విరమణ చేసిన రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రొఫెసర్లు లక్ష్మి, బాబి తదితరులు పాల్గొన్నారు. షార్ ఉద్యోగుల తరపున అశోక్‌కుమార్, రామ్‌కుమార్, మునిరాజా, వెంకటేష్, ఆదిత్య తదితరులు పాల్గొని అంతరిక్ష ప్రగతిని గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాలలో పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## కుప్పంలో చిరుతపులి కలకలం..

- బంధించేందుకు అటవీ అధికారుల యత్నాలు
- తప్పించుకున్న చిరుత.. జనంలో ఆందోళన!!

వార్త మెయిన్‌లో

## రాబడి ఎక్కడ ఉంటే ఎంఎల్ఏ 'బడి' అక్కడే!

**బొజ్జల సుధీర్‌రెడ్డి విమర్శ**



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జలసుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త
రాబడి ఎక్కడ ఉంటే ఎంఎల్‌ఏ బడి అక్కడే ఉంటుందని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశానికి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి బీదరవిచంద్ర, నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టివెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబడి ఎక్కడ ఉంటుందో అక్కడే శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బడి ఉంటుందని విమర్శించారు. గతనెలరోజుల నుంచి శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రూరల్ ప్రాంతాల్లో బాదుడే..బాదుడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామీణ ప్రాంతాల్లోఎక్కడా అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. పేదోళ్ళు పేదోళ్ళుగా ఉన్నారని బలమైనా వైకాపా నాయకులు మేడలు కట్టుకున్నారని అయితే కొందరు వైకాపా నాయకులే కాంటాక్టు పనులు చేసి బిల్లులురాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. సాక్షాత్తు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా ఫ్లెక్సీలు ఏర్పాటుచేయకండిని జివో జారీచేసినా శ్రీకాళహస్తిలో మాత్రం అమలు జరగడం లేదన్నారు. తొట్టంబేడులో రాత్రివేళల్లో 12జెసిబిలు, 26టిప్పర్లతో ఇసుకమాఫియా జరుగుతుందని విమర్శించారు. పోలీసులు, విజిలెన్స్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని శ్రీకాళహస్తి ఆలయంలో ఓ కాంటాక్టర్‌ను అడ్డుపెట్టుకుని ఆదాయం పొందుతున్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 38 ప్యాక్టరీలు వచ్చాయని, ఇప్పటి వరకు తమ హయాంలో వచ్చిన ప్యాక్టరీలకు తిరిగి భూమిపూజలు చేయడంతప్ప కొత్తగా పరిశ్రమలు ఏవీ తీసుకురాలేదని దుయ్యబట్టారు. టిడ్కో ఇండ్లు ఇప్పటి వరకు పూర్తయ్యాయని కట్టిన ఆరు భవనాల్లో రెండు భవనాలకు పార్టీరంగులు వేసుకున్నారన్నారు. ప్రతిపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం పర్యటనకు వస్తే అక్కడ ఉన్న అన్యాక్యాంటీన్‌ను ధ్వంసంచేయడం వివాదం చేయడం ఆయన్న రోడ్డుపై కూర్చోబెట్టడం వైకాపా నాయకులు దౌరజ్జన్యం చేయడం తగదన్నారు. తమ ఓర్పును చేతగాని తనంగా తీసుకోవద్దన్నారు. స్కీంలు స్కాంల కోసమే సిఎం పథకాలు ప్రవేశపెడుతున్నారని వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును సిఎంగా చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి బీదరవిచంద్ర మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్‌నురద్దుచేస్తామని హామీ ఇచ్చిన సిఎం ఇప్పుడు ఉద్యోగులను వేధింపులకుగురిచేస్తూ వారిని ప్యాక్షనిస్టులుగా చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్‌ఏ అవినీతి,అరాచకాలు ఏవిధంగా ఉన్నాయో ప్రజలకు తెలుస్తోందన్నారు. వైకాపా ఓటమి భయంతో ఎంపి, ఎంఎల్‌ఏల సీట్లు మార్చుతామంటూ ప్రకటనలు చేస్తోందన్నారు.తాము కూడా తలచుకుంటే పాదయాత్రలు, ఓదార్పుయాత్రలు చేసేవారు కాదన్నారు. స్కీంలు, స్కాంలతో ప్రభుత్వం నిండిపోయిందన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టివెంకటేశ్వర్లు, తెదేపా నాయకులు రేణుకాదేవి, చక్రాల.ఉష, మునిరాజనాయుడు, గాలిమురళీనాయుడు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, దశరదాచారి, చెంచయ్యానాయుడు,పోలూరుశ్రీనివాసులురెడ్డి, డిల్లీబాబు, ప్రకాష్‌నాయుడు, మునిరాజయాదవ్ పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉష్ణోగ్రతలు

30/8/2022



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 26 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 33 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

### బంగారం ధరలు

30/8/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,790
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,225

### కోడిగ్రుడ్ల ధరలు

30/8/2022



కోడిగ్రుడ్డు :రూ.5.00
1 డజను: రూ.60.00

## బ్రహ్మోత్సవాలకు ముందే వాహనాల పార్కింగ్, దొంగతనాల నియంత్రణపై దృష్టి

**-27న సిఎం జగన్ పర్యటనకు భద్రతపై సమీక్ష**



తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:
ఏడుకొండల్లో సెప్టెంబర్ 27నుంచి మొదలుకానున్న వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి తొమ్మిదిరోజులు విచ్చేసే భక్తుల వాహనాల పార్కింగ్, దొంగతనాల నియంత్రణపై పోలీసు,విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. భక్తుల భద్రతకు తగిన చర్యలు తీసుకునే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు ముందే తిరుమలలో భద్రత, భక్తులు ప్రశాంత వాహనాలవీక్షణ తదితర అంశాలపై మంగళవారం ఉదయం తిరుమలలోని పిఎసి 4లో ఉన్న కామన్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో తిరుమల అదనపుఎస్పీ మునిరామయ్య, టిటిడి విజిఓ బాలిరెడ్డి,ఇఇ జగన్‌మోహన్‌రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ వేణుగోపాల్, తిరుమల సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి(1టౌన్), కె.చంద్రశేఖర్(2టౌన్), ఏవిఎస్‌లు అల్లం సురేంద్ర(ఆలయం), సాయిగిరిధర్, మనోహర్, శివయ్య (సెక్టార్), సిబ్బందితో కలసి సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా అదనపుఎస్పీ మునిరామయ్య మాట్లాడుతూ దేవుని బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 27నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో తొలిరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉంటుందన్నారు. ఆ రోజు ప్రముఖులు విచ్చేసే అవకాశం ఉందని, భద్రతపరంగా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రోజుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, భక్తుల భద్రత, దొంగతనాల నియంత్రణకు చర్యలు, ఘాట్‌లో కూంబింగ్, రాత్రి గస్తీ విధులు, ఆలయం పరిసరాల్లో నిరంతర నిఘా, అవసరమైన భద్రత పరికరాలు తెప్పించుకోవడం, గ్యాలరీల్లో, ఆలయం క్యూలైన్లలో తోపులాట లేకుండా చూడటం వంటివాటిపై చర్చించారు. ప్రశాంతంగా ,విజయవతంంగా దేవుని బ్రహ్మోత్సవాలు జరిపించేలా అందరూ సహకారం అవసరమని అన్నారు.

## ఆర్‌బీకేలద్వారా రైతులకు విత్తనాలు

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పేర్నాటి సుష్మిత్



మాట్లాడుతున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పేర్నాటి సుష్మిత్.

కోట,ఆగస్టు 30 ప్రభాతవార్త
రైతులకు సంబంధించిన అన్ని రకాల విత్తనాలను ఆర్‌బీకేల ద్వారా నాన్ సబ్సిడి కింది వరి, వేరుశెనగ, మినుము, పెసర, ముడిశనగలు, తదితర విత్తనాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకొంటున్నట్లు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పేర్నాటి సుష్మిత్ అన్నారు. మంగళవారం విజయవాడలో జరిగిన 210 బోర్డు సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాసెసింగ్ యూనిట్లులో పనిచేస్తున్న రోజు వారి కూలీలకు రాను పోను ఖర్చుల కింది రూ 40 , అదే విధంగా విత్తనాభివృద్ధి సంస్దలో పని చేస్తున్న సెక్యూరిటి గార్డులకు 1200 రూపాయలను పెంచే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.సీడ్ ఆఫీసర్స్ ,టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బందికి పునర్విభజన తర్వాత కొత్త జిల్లాలకు ఉద్యోగులను నియమించుకొనేందుకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 ప్రాసెసింగ్ యూనిట్లు ,గోదాముల నిర్మాణలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పోలీస్ హూసింగ్ కార్పొరేషన్ సంస్ద ద్వారా ఆంప్రధప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్దకు 5 కోట్లు రూపాయాలను ఇస్తున్నట్లు మరో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తూర్పు రాయలసీమ పట్టభ్రల వైకాపా అభ్యర్ధి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలు పేదలకు వరాలు - ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

బంగారుపాళ్యం, ఆగస్టు 30 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నవరత్నాలు నిరుపేదలకు వరాలు వంటివని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాగి మానుపెంట పంచాయతీ పరిధిలోని బిఎల్ కండ్రిగ, చంద్రశేఖర పురం, రాగిమానుపెంట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఎమ్మెల్యే చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి లబ్ది జరిగేలా నవరత్నాలు పథకాలను



సిఎంవైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. అలాగే ప్రజల నుండి వచ్చే సమస్యలను అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామ చంద్రారెడ్డి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపిలు శిరీష్‌రెడ్డి, జయకుమార్‌లు, జిల్లా వైకాపా లీగల్ సెల్ అధ్యక్షులు తోట పురుషోత్తం, సర్పంచ్ తోట శ్రీహరి, వైకాపా నాయ కులు దొరస్వామి, కృష్ణమూర్తి, కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శరత్ రెడ్డి, సర్దార్, రఘురాజు, నాగరాజు, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రే యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి.. మరోవ్యక్తికి గాయాలు

పెద్ద పంజాణి, ఆగస్టు 30 ప్రభాతవార్త



ద్విచక్రవాహనంను లారీ ఢీకొన్న సంఘటనలో ఓ వృద్ధుడు మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు పెద్దారికుంట నుంచి శ్రీరామ పురం గ్రామానికి పెద్దారికుంటకు చెందిన బుడ్డయ్య (70), శ్రీరామపురంకు చెందిన ఎల్లయ్యలు ద్విచక్రవాహనంలో వస్తుండగా మదనపల్లి వైపు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొందన్నారు. దీంతో స్థానికులు హుటాహుటిన గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం పుంగనూరు ఆస్పత్రికి తరలించారు. అక్కడ బుడ్డయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై స్వర్ణతేజ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసిసిబి సరికొత్త డిపాజిట్ పథకం

చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సెప్టెంబర్ 1 నుండి సరికొత్త డిపాజిట్ పథకం నక్షత్ర డిపాజిట్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద డిపాజిట్ చేసిన వారికి 6.75 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్‌లకు అయితే 7.25 శాతం వడ్డీ చెల్లించనుంది. ఈ పథకం కింద డిసిసిబి బ్యాంకు శాఖల్లో సెప్టెంబర్ 1 నుండి 17వ తేదీ వరకు డిపాజిట్లను స్వీకరిస్తామని డిసిసిబి ఛైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, సిఇఓ మనోహర్‌గౌడ్‌లు పేర్కొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

పాలసముద్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త:



వర్షాలతో అతలాకుతలమైన పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ పరిధిలో అత్తిమంజేరిపేట-వనదుర్గాపురం తారురోడ్డు మరమ్మతు పనులను జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురుప్రసాద్ తన సొంత నిధులు వెచ్చించి బాగు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వనదుర్గాపురం రహదారి కొట్టుకుపోయి గుంతలమైంది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురప్రసాద్ తహసిల్దారు బాబును సంప్రదించి తన సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు చేస్తానని అనుమతి తీసుకొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం జెసిబిలు, ట్రాక్టర్లతో రహదారిలోని గుంతలకు మట్టిని తోలి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు.

## ఇంటర్ ఫలితాల్లో ఐఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త



ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ఇంప్రూవ్ మెంట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక ఐఆర్ఎం జూనియ ర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. ఈసం దర్భంగా విద్యార్థులను ఛైర్మన్ బిఎం దయానిధి అభినందించారు.

## మున్సిపల్ కార్మికులకు హైజెనిక్ కిట్లు పంపిణీ

కుప్పంరూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ కార్మికులకు మంగళవారం ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో హైజెనిక్ కిట్ల ను మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెడ్ క్రాస్ సొసై టీకార్యదర్శి జగదీష్‌బాబులు పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ హైజెనిక్ కిట్లవాడకం తో కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలోవైస్ ఛైర్మన్ హాఫీజ్, కమీషనర్ రవిరెడ్డి, కౌన్సిలర్లు రంగయ్య, సయ్యద్ అలీ, సోమశేఖర్, జగన్, మోహన్‌రాం ,విజయ్, రాజ్‌కుమార్, నాగరాజు, పిఎసిఎస్‌మాజీఛైర్మన్‌పత్రాల మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి భూమిపూజ

రామకుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త



మండలంలోని మణీంద్రం గ్రామంలో రూరల్ హెల్త్ క్లినిక్ భవననిర్మాణంకు భూమిపూజ చేశారు. సర్పంచ్ ఉష చంద్రమో హన్‌రెడ్డిమాట్లాడుతూమంత్రిపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌ల చొరవతో గ్రామానికి ఆరోగ్య కేంద్రం మంజూరైంద న్నారు. కార్యక్రమంలో నేతలు రఘు, శివ, గంగయ్య పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని ప్రోత్సహిస్తే చర్యలు

కుప్పంరూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త
అంటరానితనాన్ని ఎవరైనా ప్రోత్సహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. మంగళ వారం పొన్నాంగూరులో తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపిడిఓ విజయదత్ అధ్వర్యంలో పౌర హక్కుల దినం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దళితులకు ఇళ్ల నిర్మాణ సమస్యలపై చర్చించారు. సమావేశంలో డిటి దేవరాజ్, ఎంఇఓ మహబూబ్ బాషా, విఆర్వో వెంకటేష్, నేతలు రాజ్‌కుమార్, ప్రకాష్, సతీష్, అన్నాదొరై, శశి, కలైసెల్వం, అరుణాచలం, గణేష్, అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

పలమనేరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:
పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళికృష్ణ అధ్యక్షతనమున్సిపల్‌కౌన్సిల్‌సమావేశంనిర్వహించారు. ఈసమావేశంలోమున్సిపల్ పరిధిలో చేపట్టవలసిన పలు పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. వార్డులలోని సమస్యలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడంతో ఆమె సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర డిపాజిట్‌తో అధిక వడ్డీ

పలమనేరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:
డిసిసి బ్యాంక్ ప్రవేశ పెట్టిన నక్షత్ర డిపాజిట్ పథకం ద్వారా అధిక వడ్డీ అందుతుందని పట్టణంలోని డిసిసి బ్యాంక్ మేనేజర్ రాధారాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నక్షత్ర డిపిజిట్ స్కీమ్ అత్యదిక వడ్డీతో ఒక్క సంవత్సర కాల పరిమితితో సీనియర్ సిటిజన్‌కు 7.25శాతం, ఇతరులకు 6.75 శాతం వడ్డీ లభిస్తుందని, ఈ పథకం సెప్టంబర్ 1 నుండి 17 వరకు అమలుతో ఉంటుందని తెలిపారు.

## బోరు మంజూరు చేసిన ఎంపీ

సదుం, ఆగస్టు 30 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కుమారుని ఒడ్డు చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న దోభీఘాట్‌కు బోరు కావాలని ఎల్లమ్మ రజక సహకార సంఘం నాయకులు రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని కోరారు. దీనితో ఆయన బీసీ కార్పొరేషన అధికారులతో మాట్లాడి బోరు మంజూరు చేశారు. దాదాపు 10 లక్షలు నిధులు మంజూరు చేడయంతో బోరు వేశారు. నీరు పుష్కలంగా పడ్డాయి.

## 3న శ్రీవారిపాదక్షేత్రం వార్షికోత్సవం

సదుం ఆగస్టు 30 ప్రభాతవార్త
మండల పరిధిలోని కొత్తపల్లెలో నిర్మించిన శ్రీవారి పాదక్షేత్రంలో శ్రీవెంకటేశ్వరస్వామి వారి విగ్రహప్రతిష్ట జరిగి ఏడాది గడుస్తుండటంతో నిర్వహకులు సెప్టెంబరు 3న వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. ఆరోజు స్వామి వారికి కల్యాణోత్సవం, హోమం, అభిషేకాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ, అనంతరం బలిజపల్లె వాస్తవ్యులుగంగాధరం బృందం ఆధ్వర యంలో భజనలు, కీర్తనలు, చెక్కభజనలు ఏర్పాటు చేశారు.

## పచ్చిరొట్ట ఎరువులతో అధిక ఉపయోగాలు

రొంపిచెర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త
రైతులు పొలంలో పచ్చి రొట్ట ఎరువులను వాడటం వల్ల అధిక ఉపయోగాలు ఉన్నాయని ఉద్యానవనశాఖాధికారిణి శివకుమారి తెలిపారు. మంగళవారం చెరకువారిపల్లె రైతు భరోసా కేంద్రం పరిదిలో రైతులకు సమావేశం నిర్వహించి పచ్చిరొట్ట ఎరువుల వలన కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. దీని వలన నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని, నత్రజనికి సంబందించిన ఎరువులు వాడకం తగ్గుతుందని చెప్పారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జిలు హరిత, మునిశేఖర్, మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఆర్‌కె ప్రతిభ

చిత్తూరురూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:
పట్టణంలోని రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ ప్రథమ సంవత్సర సప్లిమెంటరీ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచారని కళాశాల కరస్పాండెంట్ డి.కె. బద్రీనారాయణ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్‌తోపాటు ప్రిన్సిపాల్ ఎం.రమేష్‌బాబు, అధ్యాపకబృందం తదితరులు అభినందనలు తెలిపారు.

## పిల్లలు పాఠశాలల్లో చదువుకోవాలి

రొంపిచెర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త
పిల్లలు అందరు పాఠశాలల్లో చదువుకోవాలని తహశీల్దారు మురాషావలి అన్నారు. మంగళవారం కూరపర్తివారిపల్లె పంచాయతీ గంపలమాదిగపల్లెలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ పల్లెలో పిల్లలు చాలా మంది పాఠశాలలకు వెళ్లడం లేదని డ్రాపవుట్స్‌గా ఉన్నట్లు తెలిసిందన్నారు. వారిని పాఠశాలకు పంపించాలని చెప్పారు. అదేవిధంగా గ్రామానికి సంబంధించిన భూసమస్యలు, స్మశానసమస్య, పేదలకు పట్టాలు, ఇంటి సమస్యలు, పెన్షన్లు, చేయూత పథకాలపై ఎమ్మార్పీఎస్ అద్యక్షుడు పి.నాగరాజ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాపయ్య, అంజి, ధర్మరాజు, మహేష్, శేఖర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రతివార్డులో 2కోట్లతో అభివృద్ధి పనులు

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్
- రాజుకాల్వలు.. రోడ్ల దురాక్రమణపై చర్యలు చేపట్టాలి !!

కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త
కుప్పం మున్సిపాలిటీలోని 25వార్డుల్లో ఒక్కోవార్డు పరిధిలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ మాట్లాడారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి కేటాయించిన 65కోట్ల నిధులతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రధానంగా పట్టణంలో రోడ్లు, రాజుకాలువల ఆక్రమణలపై కమీషనర్ దృష్టి సారించాలని ఆదేశించారు. రాజుకా



లువలపై లేఔట్లు ఉన్నా సరే వాటిని తొలగించాలని ఆదేశించారు. పట్టణంలో రోడ్లలో ఆక్రమణల నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారని కమీషనర్ తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులో చెత్తను కంప్రెస్ చేసే యంత్రాన్ని త్వరలోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనర్ రవిరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో 1200 ఇళ్ల మంజూరైతే ఇంకా 500 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని కౌన్సిలర్లు లబ్దిదారులు గృహాలు కట్టుకునేలా చూడాలని కోరారు. రెండో వైస్ ఛైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ మోడల్ కాలనీ, సామగుట్టపల్లిలో డ్రైనేజీల నిర్మాణంకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో రెండో వైస్ ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట, కోట, వెంకటగిరి, బాలాయపల్లి దొరవారిసత్రం,

## అక్కంపేట సబ్‌స్టేషన్‌లో విద్యుత్ పునరుద్ధరణ

తడ, ఆగస్టు 30 ప్రభాతవార్త
తడ మండలం అక్కంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. తడ ఏఈ మురళీ, ఇతర అధికారులు, సిబ్బంది సోమవారం అర్ధరాత్రి దాకా విధి నిర్వహణలో పాల్గొని సమీప గ్రామాలకు సరఫరా ఇచ్చారు. 24 గంటల పాటు ఆ సమీప గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందుల పాలయ్యారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీనితో అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడమే కాకుండా ఇకముందు సరఫరాలో తరచూ అంతరాయాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## మోటార్‌బైక్‌లు ఢీ- ఒకరికి తీవ్రగాయాలు

చిల్లకూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త



మండలంలోని వరగలి క్రాస్‌రోడ్డు సమీపంలో మంగళవారం ఎదురె దురుగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో తిక్కవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అశోక్‌కి తీవ్రగాయాల య్యాయి. సమాచారం అందుకున్న 108 వాహనం వారు చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యకోసం నెల్లూరుకి తరలించారు.

## పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి వినాయకవిగ్రహాలు వాడాలి

చిల్లకూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు మాత్రమే వాడాలని ఏరూరు గ్రామానికి చెందిన మంచాల సనత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఏరూరు సాగర్ తీరాన వినాయక చవితిని పురస్కరించుకొని శిలికాశ్యాండ్‌తో గోగ్రీన్ అనే నినాదంతో సైతిక శిల్పం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతు ప్లాస్టరాప్‌ప్యారీస్ ఇతర రకాలతో విగ్రహాలు తయారు చేయడం వల్ల చెరువులు నదులు, సముద్రంలో విగ్రహాలు నిమజ్జనం చేయడంతో పర్యావరణం కలుషితమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అలా కాకుండా మట్టి వి గ్రహాలు వాడితే పర్యావరణాన్ని కాపాడవచ్చునని అన్నారు. భావితరాలకు మంచి వాతావరణం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకంతో అధిక లాభాలు

-కెవికె అధిపతి డాక్టర్ బిజి రాజులు



వెంకటగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త
శాస్త్రీయ పద్ధతిలో గొ ర్రెలను పెంచితే అధిక లాభాలు పొందవచ్చునని కృషివిజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ బిజి రాజులు తెలిపారు. మంగళవారం నాడు గొర్రెలు, పొట్టేళ్ల పెంపకంపై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. వేసవి, వర్షాకాలంలో వాటిని జాగ్రత్తగ చూసుకోవాలని తెలిపారు. గొ ర్రెలకు వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి చికిత్సలు చేయించాలని సూచించారు. కోడిపిలల్ల పెంపకంపై కూడా సూచనలు ఇచ్చారు. కృషివిజ్ఞాన కేంద్రం ద్వారా పలు సూచనలు, సలహాలు ఇస్తామని తెలిపారు. రైతులు కృషివిజ్ఞాన కేంద్రాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి సా ్వమిబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసి మాజీఎంఎల్ఏ కురుగొండ్ల

వెంకటగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళవారం మాజీ ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ, నాయ కులు కలిసి స్వాగతం పలికారు, నియో జవర్గంలో వైసిపి నేతలు చేస్తున్న అరాచకాల గురించి వివరించారు. కాగా టిడిపి జాతీయ కార్యదరి ్శ బీద రవి చంద్ర, మాజీ ఎంఎల్ఏలు నెలవల సుబ్రమణ్యం, పి సునిల్‌కుమార్, మాజీ మేయర్ అబ్దుల్ అజిజ్ తదితర నేతలు కలిసి స్వాగతం పలికారు. జిల్లా రాజకీయాలపై ఆయన చరి ్చంచారు.

# గురువులను గుండాలుగా చూస్తారా ? తెదేపా నాయకులు జీలీల్‌ఆహ్మద్ బాష



కోట, ఆగస్టు 30 ప్రభాతవార్త
ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత విధానాలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని తెదేపా తిరుపతి పార్లమెంట్ నియాజక వర్గం మైనార్టీ నాయకులు షెక్.జలీల్ ఆహ్మద్ బాష అన్నారు. ఆయన మంగళవారం కోట లో విలేకర్లతో మాట్లాడారు. సమాజంలో గురువులు స్దానం అత్యున్నమైందని అ లాంటి గురువులను సిఎం జగన్ మోహ న్‌రెడ్డి కంటికి గూండాలుగా కనపబడుతున్నారని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు హామీ అమలు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యా యులు సంఘాలు సెప్టెంబర్ 1న తలపెట్టిన మిలీనయం, మార్చ్ సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమాలను పోలీస్ యంత్రాంగంతో భగ్నం చేసిన విధానంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారం రోజులో లోపాల సీపీఎస్ రద్దు చేస్తామని ప్రకటించి మూడేళ్ల అవుతున్న అమలు చేయకపోగా సీపీఎస్ రద్దు కొరినా వారిని అరెస్టులు చేయించడం ఏమిటిన్నారు. మూడేళ్ల ఎంతో ఆశగా ఎదురు చూసిన ఉద్యోగులకు నిరాశ మిగల డంతో వారు ఆందోళన బాట పట్టరన్నారు. సమస్యలను శాంతియు తంగా పరిష్కరించకపోగా వారిని బలవంతంగా స్టేషన్లుకు పిలవడం, ఇళ్లకు వెళ్లి బైండోవర్లు చేయడం సిగ్గుచేటన్నారు. సెప్టెంబరు 5న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగానైనా వారికిచ్చిన మాట ప్రకారంసీపీఎస్‌రద్దుచేసిమాటనిలబెట్టుకోవాలనిఆయన సూచించారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే లక్ష్యం

ఎపిఓ విజయమ్మ

కోట, ఆగస్టు 30 ప్రభాతవార్త
మండలంలోని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కోట మండల ఎపిఓ విజయమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిట్టేడు పంచాయతీలోని మైక్రోటవర్ కాలనీల వద్ద జరుగుతున్న పనులను ఆమె పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కూలీ ధర గిట్టుబాటు కావాలంటే ఎక్కువ పని గంటలు పని చేయాల్సి ఉందన్నారు. పనుల్లో నాణ్యత లేకపోతే ఒప్పుకునే ప్రసక్తి లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ప్రతి ఒక్కరు పనికి రావాలన్నారు. 78 మంది కూలీలు హజరైనట్లు పేర్కొన్నారు.

## అంగన్‌వాడి పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి : సిడిపిఓ

వెంకటగిరి ఆగస్టు 30 పభాతవార్త
వెంకటగిరి డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో ఉన్న అంగన్‌వాడి వర్కర్స్, ఆయా పోస్టులకు సెప్టెంబర్ నెల 8వతేది లోపల దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ షంషాద్‌బేగం తెలిపారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 తరగతి ఉత్తీర్ణులై, 21 సంవత్సరాల నుండి 35 వయస్సు కల్గిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వెంకటగిరి మండలంలో కమ్మపల్లి, సోమసానిగుంట, చింతగుంట, బాలాయపల్లిమండలంలోపాకపూడి, సిద్దాగుంట, పిగిలాం, డక్కిలిమండలంలోడి ఉప్పరపల్లి, నాగవోలు, పలుగోడు, ఆల్తూరుపాడు గ్రామాల్లో అంగన్ వాడి కేంద్రాలలో కాలీలు ఉన్నట్లు తెలిపారు.

## స్మశాన వాటికల పరిరక్షణకు చర్యలు

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:
నగర పరిధిలోని స్మశాన వాటికలను సం రక్షించడానికి అధికారులు చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొ న్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం మేయర్ ఆముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణ, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, తహసిల్దారు పార్వతి, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఐటిఐ వెనుక భాగం వున్న స్మశాన వాటికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇ ధనలక్ష్మి, డిఇ రమణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కాలుష్య రహితంగా వినాయక చవితి వేడుకలు

చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:



చిత్తూరు నగర ప్రజలు కాలుష్య రహిత వినాయకచవితి వేడుకలు నిర్వహిం చుకోవాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపునిచ్చారు. వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని ఇప్పటికే నగరంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు, ఆలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. మండపాల వద్ద పారిశుధ్య పనుల నిర్వహణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

# గిరిజన విద్యార్థిని వేధించి వుంటే టీచర్లపై చర్యలు

- విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై సమగ్ర విచారణ
- వసతిగృహంలో భోజనం సక్రమంగా పెట్టడం లేదని విద్యార్థినిలు ఫిర్యాదు
- రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు హాస్టల్ తనిఖీలో వెల్లడైన నిజాలు

చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:
చిత్తూరు ఎస్టేట్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరిపి ఉపాధ్యాయులు ఎవరైనా విద్యార్థినిని వేధించి వుంటే వారిపై చర్యలు తీసుకొంటామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. చిత్తూరు గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్యత్నం జరిగిన విషయం పత్రికల్లో వార్తలు రావడంతో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ మంగళవారం జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి ఎస్.మూర్తితో కలిసి హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో కమీషన్ సభ్యుడు మాట్లాడారు. విద్యార్థినిలు హాస్టల్‌లో సక్రమంగా భోజనం నాణ్యతగా లేదని, అలాగే సాంబర్, మజ్జిగ, రసం, ఇతర పదర్ధాల్లో



నాణ్యత లోపించినవి తమకు పెడ్తున్నారని విద్యార్థులు కమీషన్ సభ్యుడికి ఫిర్యాదు చేశారు. అలాగే పాఠశాలలో ఇంగ్లీషు సబ్జెక్టు టీచర్ లేదని, వాచ్‌మెన్ సైతం లేదని విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు. అయితే ఆత్మాహత్యాయత్నంకు పాల్పడిన విద్యార్థిని సంఘటన జరిగిన అనంతరం ఆమె తల్లిదండ్రులు ఆమెను స్వగ్రామం మదనపల్లిలోని తాండాకు తీసుకెళ్ళి పోవడంతో ఆ విద్యార్థిని హాస్టల్‌లో లేదు. ఈ క్రమంలో బాధిత విద్యార్థిని విచారించి ఆ విద్యార్థినిపై నిజంగా వేధింపులకు ఉపాధ్యాయులు పాల్పడి వుంటే కచ్చితంగా సంబంధిత టీచర్లపై చర్యలు తీసుకొంటామని కమీషన్ సభ్యుడు స్పష్టం చేశారు. విద్యార్థిని ఆత్మహత్యా ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే ఈ ఘటనపై కలెక్టర్, ఎస్పీలను కలిసి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనిల కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రేణిగుంటకు తరలివెళ్ళిన తెదేపా నాయకులు ...

నాయుడుపేట రూరల్ ఆగస్టు ప్రభాతవార్త :
తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తిరుపతి, చిత్తూరు జిల్లాలు పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు సూళ్ళూరుపేట నియోజకవర్గం ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి సుమారు 100కార్లులో నాయుడుపేట నుండి రేణిగుంట విమానశ్రయానికి ర్యాలీగా తరలివెళ్ళారు. అనంతరం రేణిగుం



ట విమానాశ్రయంలో మాజీమంత్రి నారా లోకేష్‌కు నెలవల సుబ్రమణ్యం ఘనస్వాగతంపలికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట తిరువూరు సుధాకర్‌రెడ్డి, బొమ్మన శ్రీధర్, విజయ్‌కుమార్‌వేమసానిశ్రీనివాసులునాయుడు, కొక్కు శంకరయ్య, కంధన కృష్ణరెడ్డి, ఆకుతోట రమేష్, ప్రసాద్‌నాయుడు, దొరవారిసత్రం బిసిసెల్ అధ్యక్షుడు వల్లిపి వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను జకరయ్య, బందిలి ఉదయ్‌కుమార్, రవీంద్రనాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ గ్రౌండ్ పనులు వేగవంతం: ఎస్పీ



చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త: జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ గ్రౌండ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ రిశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ గ్రౌండ్ నిర్మాణ పనులను మంగళవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున జరిగి అన్ని రకాల స్పోర్ట్స్ కార్యక్రమాలు నిర్వహించడానికి కొత్తగా పోలీస్ స్పోర్ట్స్ గ్రౌండ్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఓ ఆర్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

## విజయా డెయిరీని పరిశీలించిన అమూల్ ప్రతినిధులు



చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త: దీర్ఘకాలంగా మూసివున్న చిత్తూరు విజయ డైరీలోని మిషనరీతో పాటు పరిసరాలను గుజరాత్ అమూల్ డైరీ ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. అమూల్ డైరీ మదనపల్లి ప్రాంతంలో నిర్వహణను పరిశీలించడానికి డైరీ వైస్ ఛైర్మన్ రాజేంద్ర పెరుమార్, ఆ సంస్థ డైరెక్టర్లు వచ్చారు. మదనపల్లి నుండి తిరుపతికి వీరు వెళ్తున్న సమయంలో మార్గమధ్యం చిత్తూరులోని విజయ డైరీని పరిశీలించాలని నిర్ణయించారు. ఈ మేరకు డైరీలోని మిషనరీతో పాటు డైరీకి సంబంధించి ఇది వరకు నిర్వహణలో వున్న పలు విభాగాలను వారు పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమాల అడ్డుకట్టకు చర్యలు



పాలసముద్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త: పాలసముద్రం మండల పరిధిలో ప్రభుత్వ పథకాల మంజూరులో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.గురు ప్రసాద్ కోరారు. పాలసముద్రం మండల తహసిల్దారు బాబు, ఎంపిడిఓ విద్యావతిలను మంగళవారం ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పలు పంచాయతీల్లో నీటి సమస్య, పారిశుధ్య సమస్య, వీధిలైట్లు, రహదారి సమస్యలు వున్నాయని, వీటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘ జిల్లా జాయింట్ సెక్రటరీ నవీన్, శీనురాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన వరిరైతులు-ఆందోళనలో అన్నదాతలు



బాలాయపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త : గత కొద్దిరోజుల నుండి విస్తారంగా వర్షాలు పడుతుండడంతో రైతులు అపారనష్టానికి గురయ్యారు. వరిపంట చేతికి వచ్చిన దశలో వర్షాలు పడుతున్నాయని వారు ఆవేదన చెందారు. మండలంలోని రైతులు విస్తారంగా ఎడగారు పంటను సాగు చేస్తున్నారు. వర్షానికి పంటలోని వడ్లు రాలి పోతున్నట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే వర్షాలకు నష్టపోయామని మరలా వర్షాలు పడితే ఇంకా నష్టపోతామని రైతులు తెలిపారు.

## నారా లోకేష్‌కు ఘన స్వాగతం



రేణిగుంట, ఆగస్టు 30 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు రేణిగుంట విమానాశ్రయంలో మంగళవారం అపూర్వ స్వాగతం లభించింది. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు స్వాగతం పలకడానికి తరలి వచ్చారు. విమానాశ్రయం నుంచి వెలుపలకు వచ్చిన ఆయనకు మహిళలు మంగళ హారతులు ఇచ్చి తిలకందించారు. పలువురు తెలుగు తమ్ముళ్లు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన తెలుగు తమ్ముళ్ల కాన్వాయ్ రాగా చిత్తూరు బయలుదేరి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు పులివర్తి నాని, కిషోర్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ, చక్రాల ఉష, అనిత, రవినాయుడు, సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, పార్టీ నియోజకవర్గ మైనారిటీ నేత అఫ్రోజ్, నెల్లూరు సుబ్రహ్మణ్యం, కొరియర్ రవి, కన్నన్‌రెడ్డి, మురళి, నవాబు, దినేష్, దినేష్, సిటీ సుబ్రహ్మ ణ్యంలతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఉన్నారు.

## మట్టివిగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ..ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త : మట్టివిగ్రహాలతోనే వినాయకచవితి వేడుకలను నిర్వహించు కోవాలని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోను మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోను, ఏర్పేడు మరియు రేణిగుంటలో 20వేల మట్టి వినాయక ప్రతిమలను మరియు పర్యావరణాన్ని కాపాడడం కోసం చెట్లను ప్రజలకు ఉచితంగా పంపిణీచేశారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం నియోజకవర్గంలో 20వేల వినాయక మట్టి విగ్రహాలను మరియు చెట్లను పంపిణీచేయడం జరుగుతోందన్నారు. కావున ప్రతి ఒక్కరు వారి ఇంట్లోనే మట్టివిగ్రహాలు పెట్టుకుని పూజించి, మట్టిగణపతి విగ్రహాలను ఇంట్లోనే నిమజ్జనం చేసుకుని అందులో పూలమొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకోసం, మానవ జీవితం మనుగడకోసం ప్రతి ఒక్కరు దోహదపడాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ విశ్వనాథ్, ఎస్ఐ సంజీవకుమార్, ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు సుమతి, మున్నారాయల్, నాయకులు కోళ్ళూరు హరనాథ్ నాయుడు, కంటా ఉదయ్‌కుమార్, సురేష్, గురవయ్య, సుబ్బరాయలు, శేఖర్, రమేష్, బాబు, గణేష్, సమీర్, మణి, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెలుపల క్యూలైన్‌లో ఎండకు జడిసి భక్తుల తంటాలు



తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగితే చాలు.. వైకుంఠం క్యూలైన్లలోంచి ఆలయం లోనికి వెళ్ళే భక్తుల లైన్‌ను క్రిందవరుసలో భాష్యకార్ల సన్నిధి వద్ద మళ్ళిస్తారు. సాదారణంగా భక్తులు మోస్తరుగా వుండి, వైకుంఠంలో 20వరకు కంపార్టుమెంట్లు నిండితే నాలుగు కంపార్టుమెంట్లలో భక్తులను ఒకసారి ఆలయంలోనికి వదులుతారు. ఇక్కడ భక్తులు కదిలే వంతెనపై నుంచి దక్షిణవైపు ఎలిఫెంట్ గేట్‌మీదుగా క్యూలైన్‌లో ఆలయంలోనికి చేరుకుంటారు. ఒకవేళ భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ క్యూలైన్ల లోనే ఎక్కువగా ఉండి,తోపులాటకు అవకాశం ఉంటే వెంటనే భక్తుల లైన్‌ను క్రింద అనుమతించి ప్రత్యేకలైన్‌గా పంపుతారు. ఇక్కడ ఇలా వెలుపలకు వచ్చిన భక్తుల లైన్‌లో కొంతదూరం ఎండకు ఎండుతూ,వాన కురిస్తే తడుస్తూ ఉండటం కనిపిస్తుంది. ఈ మధ్యభాగంలో కొంతవరకు కదిలే రూఫ్‌ను అమర్చితే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## చిన్నారిచే.. పూసలతో వినాయక చిత్రం

ఒకటవ తరగతి చదువుతున్న ఎస్.చైత్రశ్రీ వినాయక చవితి సందర్భంగా పూసలతో వినాయక ప్రతిమను తయారు చేసింది.పర్యావరణాన్ని పరిరక్షించడంలో వినాయక ప్రతిమలను ఇలా తయారు చేయవచ్చునని చిన్నారి చైత్రశ్రీ పూసలతో కూడిన చిత్ర లేఖం తయారు చేసి అందరినీ ఆకట్టుకుంది.

ప్రభాతవార్త, రేణిగుంట

# సంస్కృతి ఇచ్చిన గొప్పవరమే సాంప్రదాయ నృత్యం

-త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి

గూడూరు,ఆగస్టు 30 ప్రభాతవార్త : సంస్కృతి ఇచ్చిన గొప్పవరమే సాంప్రదాయ నృత్యం అని వేదగురువు శ్రీత్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి ఉపదేశించారు.చాతుర్మాస్య ప్రతము, శ్రావణ మాసముగింపు, సాంస్కృతిక వైబవ వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ శంషాబాద్ మండలం ముచ్చింతల్ దివ్యక్షేత్రంలో ఆదివారం రాత్రి భరతనాట్యం,కూచిపూడి ప్రదర్శనలు నిర్వహించారు.మూడు రోజుల పాటు జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలలో చివరిరోజు సమతామూర్తి జగద్గురు శ్రీరామానుజచార్యుల స్థూపం వద్ద తిరుపతిజిల్లా గూడూరుకు చెందిన శ్రీలలిత భరతనాట్యమండలి,సంస్కృతి సమ్మేళనం,శ్రీపొన్నలూరు వీరరాఘవరెడ్డి నృత్యపాఠశాల శిక్షణ కళాకారులు భరతనాట్య ప్రదర్శన చేశారు.నాట్య గురువు పిండిమల్లిక ఆధ్వర్యంలో గాయత్రి, సుహర్షిని, ప్రజ్ఞా, నిక్షిత, జాశ్రిత,షమ్రిత,మొక్షశ్రీలు వివిధ గానాలకు అభినయం చేశారు. గూడూరు, తిరుపతి నృత్య కళాకారుల నృత్యప్రదర్శనను అహోబిల స్వామి వారు స్వయంగా చివరి వరకు తిలకించి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా జగద్గురు శ్రీరామానుజాచార్యుల స్థూపం వద్ద ఉన్న ఆడిటోరియంలో నృత్యకళాకారులను ఉద్దేశించి అహోబిల స్వామీజీ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నుంచి మన కళలు,సాహిత్యం కాపాడబడుతున్నాయనీ అన్నారు. కళ యొక్క వివిధ శైలులను మానవ శరీరంతో నాటకం,నృత్యం,సంగీత ప్రదర్శన ద్వారా గొప్పగా వివరించడం జరుగుతుందన్నారు.విద్యకు, సంస్కృతీ,సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా అంధుల పాఠశాల, కళాశాలను స్థాపించి చినజీయర్‌స్వామి సారథ్యంలో ఎంతో మందికి విద్యను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈసంధర్భంగా నృత్యగురువు పిండి మల్లికను అభినందించి,ప్రసాదాలు అందజేశారు.మూడు రోజుల పాటు చిన్నారులు చేసిన



సాంప్రదాయ నృత్యప్రదర్శనల గురించి తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ బీహార్ శాసనసభ పక్షనేత,బీహార్ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మాజీమంత్రి అశ్విన్‌కుమార్‌చౌబే నృత కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పిండి వెంకయ్య, మల్లిక, అమర్నాథ్‌రెడ్డి, శ్రావణి, అనుష ముత్యాల్, రవి, ఉడతా శశిధర్,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో తెదేపా నేతల ధర్నా

- అన్న క్యాంటీన్ పందిరి.. ఫ్లెక్సీలు ధ్వంసం చేశారని ఫిర్యాదు !!



కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త : కుప్పం ఎన్టీఆర్ విగ్రహం ఎదుట మంగళవారం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల అన్న క్యాంటీన్ ఫ్లెక్సీలు, పందిరిని ధ్వంసం చేశారని నిరసన తెలిపారు. ఈసందర్భంగా టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ పేదలకు అన్నం పెట్టే ఉద్దేశంతో కుప్పంలో అన్నదానం చేస్తుంటే ఇదివరకే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా వైకాపా కార్యకర్తలు అన్న క్యాంటీన్ సామగ్రి ధ్వంసం చేసి అలజడి సృష్టించారన్నారు. ఇప్పుడు సోమవారం రాత్రి మరలా కావాలనే అన్న క్యాంటీన్ ఫ్లెక్సీలను చించేసి తాత్కాలిక పైకప్పును ధ్వంసం చేశారన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని వైకాపా శ్రేణులకు తగు రీతిలో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపిపి సాంబశివం , నేతలు బిఎంకె రవి, డికెపల్లి మణి, రామచంద్ర, మురుగేష్, కనకరాజ్, జనార్ధనరెడ్డి, కౌన్సిలర్ సెల్వరాజ్, బిసి సెల్ అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

**అన్న క్యాంటీన్ పందిరి ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదు :**

కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న తాత్కాలిక అన్న క్యాంటీన్ పందిరిని ధ్వసం చేసి కిందకు పడేసి ధ్వంసం చేసినట్లు టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే స్థానిక తెదేపా కార్యాలయం ఆవరణలో ఉన్న బ్యానర్లు, ఆర్అండ్‌బి అతిథిగృహం వద్ద బ్యానర్లను చించేసి కుప్పంలో అల్లర్లు సృష్టిస్తున్న అల్లరి మూకలపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పోష్ యాక్ట్ -2013 అమలు పరచాలి : జిల్లా కలెక్టర్




తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 30 ప్రభాతవార్త: ప్రైవేట్ కార్యాలయాలలో, సంస్థలలో పనిచేసే చోట మహిళల కోసం తప్పనిసరిగా లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013 తప్పని సరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోష్ యాక్ట్-2013 అమలుపై జిల్లా అధికారులతో ఎన్‌జీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదుద్దేశ్యంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన పోష్ యాక్ట్-2013 అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, సంస్థలలో తప్పని సరిగా అమలుకు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటి (ఐసీసీ) ఏర్పాటు కావాలని అన్నారు. 10 మందికి పైగా సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఐసీసీ ఏర్పాటు కావాలని అందులో మహిళ ఛైర్ పర్సన్‌గా మరో ఇద్దరు మహిళలు, ఎన్‌జీవో నుంచి ఒకరిని నామినేట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎల్‌సీసీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో పకడ్బందీగా ఏర్పాటు కావాలని పది మందికి తక్కువ ఉన్న కార్యాలయాల్లో సంస్థలలో పనిచేసే మహిళలు లైంగిక వేధింపులకు గురి అయితే సంప్రదించాలని సూచించారు. ఐసీసీ, ఎల్‌సీసీ కమిటీలలో నమోదు అయిన కేసులు నిర్దేశించిన సమయం మేరకు పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కార్యాలయం, సంస్థ నుంచి నివేదికలు తప్పని సరిగా ఐసీడీఎస్ కార్యాలయాలకు పంపాల్సి ఉంటుందన్నారు. సదరు కమిటీల ఏర్పాటుకు ఐసీడీఎస్ తక్షణమే చర్యలు చేపట్టి వారం లోపు పూర్తి చేయాల్సి ఉంటుందని, పోష్ యాక్ట్-2013 అమలుకు మహిళా సంఘాలు కూడా సహకరించాలని తప్పు నిర్ధారణ అయితే శిక్ష కఠినంగా ఉండేలా అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, రైజ్ ఎన్‌జీవో సంస్థ ప్రతినిధి రామకృష్ణ, ఐసీడీఎస్, పైడి జయలక్ష్మి, జిల్లా అధికారులు, ఎన్‌జీవో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్,ఎస్పీలు



కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మంగళవారం జరుగునున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానంలో చేపట్టిన ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఆలయంలో బుధవారం నుండి సెప్టెంబర్ 20 వరకు 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విధితమే. ఈమేరకు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి దేవస్థానం వద్ద విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీలు మంగళవారం ఉదయం కాణిపాకం చేరుకుని పరిశీలించారు. ర్పాట్లును ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణలు కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎస్పీలు ఆలయంలోని క్యూలైన్లలో పలు మార్పులు చేయాలని సూచించారు. వీరి వెంట చిత్తూరు ఆర్డీఓ రేణుక, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్, ఐరాల తహశీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

**300 మందితో భారీ బందోబస్తు : సిఐ**

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు సుమారు 300 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డిలు తెలిపారు. మంగళవారం సీఐ చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి కాణిపాకంలో బ్రహ్మోత్సవ విధులను కేటాయించారు. అనంతరం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ దేవస్థానంలో బుధవారం నుండి సెప్టెంబర్ 20 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా సజావుగా నిర్వహించడానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు డీఎస్పీలు, 12 మంది సీఐలు, 26 మంది ఎస్ఐలు, 150 మంది ఏఎస్సైలు,హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఓ బొజ్జగణపయ్య..నీ బంటు నేనయ్య.. శ్రీకాళహస్తిలో చవితి సందడి



శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త : హిందువులకు మొదటి పండగ వినాయక చవితి. సాధారణంగా గ్రామాల్లో 'పిళ్ళారి చవితి పండగల్ని పిల్చుకొని వస్తుంది. ఉగాది ఊడ్చుకొని పోతుందని' చెబుతారు. ఈ ఏడాది బుధవారం వినాయక చవితి జరుపుకోబోతున్నారు. గ్రామాల్లో పండగంటే వారం ముందు నుంచి సందడి చోటు చేసుకుంది. అయితే రెండు రోజులుగా రాత్రి వేళల్లో ఓ మోస్తారు వర్షం పడడంతో వ్యాపారులు ఆందోళన చెందారు.కానీ గత రెండు సంవత్సరాలుగా కరోనా కట్టడితో వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ ఆంక్షలు విధించటంతో ఈ ఏడాది యువకులు అమితోత్సాహంతో చవితి సంబరాలు జరుపుకొనుటకు ఉద్యుక్తులయ్యారు. పట్టణంలోని చెన్నైరోడ్డులోని ధర్మరాజుల గుడి ప్రాంగణంలోను, మిట్టకండ్రిగ, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో భారీ వినాయక విగ్రహాలు అమ్మకాలు సాగాయి. వీటిని కొనుగోలు దారులు క్రేన్‌ల సాయంతో ట్రాక్టర్లో ఉంచి తీసుకెళ్ళడం కనిపించింది. జై భోళో..గణేష్ మహారాజ్‌కీ..జై అంటూ చిన్నా..పెద్దా.. తేడా లేకుండా తలకు రిబ్బన్లు కట్టుకుని సందడిచేయడం కనిపించింది. కాగా చవితి పండుగ సందర్భంగా పట్టణంలోపూల ధరలకు రెక్కలొచ్చాయి. భక్తిశ్రద్దలతో వినాయకచవితి పండుగను నిర్వహించుకునేందుకు

**వ్యాపారాల సందడి :**

వినాయక చవితి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్దంచేశారు. పట్టణంలోని పెండ్లిమండపం, బేరివారి మండపం వద్ద ప్రత్యేక వినాయక ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనేపధ్యంలో బాబుఅగ్రహారం, పాతబస్టాండు, పానగల్‌లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల వద్ద ప్రత్యేక దుకాణాలు వ్యాపారులు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. వినాయకచవితి పూజలకు కావాల్సిన పత్రితో పాటు, పూజా కార్యక్రమాలకు వినియోగించే వాటిని విక్రయించారు. దీంతో ఈ ప్రాంతాల్లో సందడినెలకొంది. పోలీసులు ముందస్తు చర్యలుగా ట్రాఫిక్‌ను బైపాస్‌మీదుగా మళ్ళించారు.మంగళవారం ఉదయం నుంచి పట్టణంలో జనం సందడి కనబడలేదు.అయితే మధ్యాహ్నం నుంచి పానగల్, ఆర్‌టిసిబస్టాండు బాబూ అగ్రహారం ప్రాంతాలు కిట కిట లాడాయి. పట్టణంలో సుమారు 250 చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. దాంతో వీధుల్లో పందిళ్ల వెలిసాయి. విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబయ్యాయి.

## పర్యావరణ పరిరక్షణలో మేము సైతం..చిట్టి చేతులతో గణపయ్యలు



రేణిగుంట, ఆగస్టు 30 ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షించడంలో మేము సైతం అంటూ రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో వినాయక చవితిని పురస్కరించుకుని బంకమట్టితో విగ్రహాలు తయారు చేసి అందరికి ఆదర్శమయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధిని ప్రేరణతో ప్రభావితమైన వారు తమ చిన్నారి చిట్టి చేతులతో బొజ్జ గణపయ్యలను తయారు చేశారు. కొంత మంది విద్యార్థినులు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో బంకమన్ను, మరి కొంత మంది పాఠశాల వెనుక వైపు ఉన్న బంకమట్టిని తీసుకొచ్చి అందమైన వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ విగ్రహాలు చూపరులను ఆకట్టుకున్నాయి. దాదాపు 330 మంది విద్యార్థులు వినాయక విగ్రహాలను తయారు చేసి వాటిని తమ ఇళ్ళలో పెట్టి పూజిస్తామని ప్రభాతవార్త ప్రతినిధి తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో చుట్టు పక్కల దగ్గర ప్రదేశాల్లో పత్రిని సేకరించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పర్యావరణాన్ని కాపాడాలని విగ్రహాలను తయారు చేసినట్లు వారు తెలిపారు. బంక మట్టితో రూపొందించే విగ్రహాలకు పూజలు జరిపి నిమజ్జనం చేయాలని తద్వారా భావితరాలకు మంచి సందేశంతో పాటు పర్యావరణ పరిరక్షణ చేసిన వారిమవుతామని పిలుపునిచ్చారు.




